## చెత్తరహిత సమాజాన్ని నిర్మిద్దాం

◆ అదనపు కలెక్టర్ తిరుపతిరావు



శ్రమదానంలో పాల్గొన్న అదనపు కలెక్టర్, మున్సిపల్ చైర్‌పర్సన్

కొత్తకోట, అక్టోబర్ 1: చెత్తరహిత సమాజాన్ని నిర్మిద్దామని అదనపు కలెక్టర్ తిరుపతిరావు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఢిల్లీ ఒలంపియాడ్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని జేసీ పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ సీడీఎంఏ ద్వారా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఇంటి శుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, కమిషనర్ శ్రీనివాసులు, వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, కౌన్సిలర్లు రామ్మోహన్‌రెడ్డి, పద్మ, సంధ్య, ఖాజా మైనుద్దీన్, మహిళా సంఘం అధ్యక్షురాలు ప్రసన్నలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు మిషేక్, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతను పాటించాలి



కొప్పునూర్‌లో శ్రమదానం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

చిన్నంబావి, అక్టోబర్ 1: ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఎంపీడీవో రవినారాయణ, సర్పంచ్ నందికౌసల్య అన్నారు. ఆదివారం మండలంలోని కొప్పునూరులో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రమదానం చేశారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలోని కంపచెట్లు, చెత్తాచెదారం, ప్లాస్టిక్‌ను తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని స్వచ్ఛతతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. అదేవిధంగా మండలకేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీవో రామస్వామి, ఎంపీటీసీ లక్ష్మి, ఉపసర్పంచ్ ఆనంద్‌యాదవ్, పంచాయతీ కార్యదర్శి రమేశ్, ఆయా సర్పంచులు, కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## సంపూర్ణ పారిశుధ్యానికి సహకరించాలి



పాన్‌గల్‌లో రోడ్డును శుభ్రపరుస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

పాన్‌గల్, అక్టోబర్ 1: సంపూర్ణ పారిశుధ్యానికి సహరించాలని సర్పంచులు జయరాములుసాగర్, శాంతమ్మ, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని మాందాపూర్, తెల్లరాళ్లపల్లి తండాలో గ్రామస్తులతో కలిసి పిచ్చిమొక్కలు, డ్రైనేజీలో మట్టి తొలగించడం, రోడ్లను శుభ్రం చేయడం వంటి శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నర్మద, మహేశ్, సోమ్లానాయక్, నీలమ్మ గ్రామస్తులు తెలిపారు.



మాందాపూర్‌లో రోడ్లపై చెత్తాచెదారం తొలగిస్తున్న నాయకులు

# స్వచ్ఛతతోనే సంపూర్ణ ఆరోగ్యం

◆ మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్ ◆ ముమ్మరంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం ◆ వీధులను శుభ్రపర్చిన ప్రజాప్రతినిధులు, యువకులు

ఆత్మకూరు, అక్టోబర్ 1: స్వచ్ఛతతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్ అన్నారు. ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మొదటి వార్డు ఖానాపూర్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని పలు వీధుల్లో పాలకవర్గం ప్రతినిధులు పాల్గొని శ్రమదానం చేశారు. ఆయా వీధుల్లో పేరుకపోయిన చెత్తచెదారాన్ని శుభ్రం చేశారు. మురుగు కాల్వల్లో పారిశుధ్యాన్ని తొలగించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలన్నారు. మున్సిపాలిటీ వాహనంలోనే చెత్తను వేయాలన్నారు. మురుగు కాల్వల్లో చెత్తను పారబోస్తే అపరాధ రుసుం విధిస్తామన్నారు. స్వచ్ఛతా వారోత్సవాల్లో భాగంగా ప్రతిఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే దోమలు ప్రబలకుండా, వ్యాధులు రాకుండా అందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్ చెన్నయ్య, కమిషనర్ నాగరాజు, బీఆర్ఎస్ అధ్యక్షుడు రవి కుమార్‌యాదవ్, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.



ఖానాపూర్‌లో శ్రమదానం చేస్తున్న మున్సిపల్ పాలకవర్గం

### గ్రామాల్లో శ్రమదానం

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 1: మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్నిగ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని గ్రామ యువకులు, పారిశుధ్య కార్మికులు ఆదివారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం నిర్వహించినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు, వీధుల్లో చెత్తాచెదారం, కంప చెట్లు, పిచ్చిమొక్కలను తొలగించామని, స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడంతో గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



దొడగుంటపల్లిలో శ్రమదానం చేస్తున్న గ్రామస్తులు

### పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, అక్టోబర్ 1: మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామస్తులు, యువకులు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన రోడ్లపై చెత్తను తొలగించడంతోపాటు కంపచెట్లు, పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ప్రతిఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు దరిచేరవని గ్రామ యువకులు పేర్కొన్నారు. ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేశామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యం

అమరచింత, అక్టోబర్ 1: పట్టణంలోని వివిధ వార్డుల్లో పచ్చదనం, పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, కమిషనర్ మహ్మద్‌ఖాజా పేర్కొన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని రాజవాలిదర్గా సమీపంలో ఉన్న పార్కులో మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి పారిశుధ్య పనులను చేపట్టి, చెత్తాచెదారంతో పాటు పార్కులో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎప్పటికప్పుడు, ఎక్కడికక్కడ పారిశుధ్య పనులు చేపట్టడంతో అంటువ్యాధుల నివారణ సాధ్యవుతుందని, ప్రజలు తమ ఇండ్ల వద్ద తడి, పొడిచెత్తను వేర్వేరుగా మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు సింధూ, లక్ష్మి, రాజ్‌కుమార్, వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

### పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

పెబ్బేరు, అక్టోబర్ 1: వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని పెబ్బేరు మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ అన్నారు. ఆదివారం ఆమె స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏక్ తారీఖ్, ఏక్ గంట, ఏక్ సాత్ పిలుపు మేరకు పట్టణంలో ఒకేరోజు 25 చోట్ల స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. స్థానిక బీసీ హాస్టల్ వద్ద చెత్త తొలగించే కార్యక్రమంలో చైర్‌పర్సన్ స్వయంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, కౌన్సిలర్ సుమతి, మేనేజర్ గణేశ్‌బాబు, సిబ్బంది రాజశేఖర్‌రెడ్డి, యోగేశ్‌కుమార్ పాల్గొన్నారు.

### పరిశుభ్రతతోనే మెరుగైన ఆరోగ్యం

వనపర్తి టౌన్, అక్టోబర్ 1: పరిసరాల పరిశుభ్రతతోనే మెరుగైన ఆరోగ్యం ఉంటుందని ఎన్‌సీసీ ప్రోగ్రాం ఆఫీసర్ ధాంసింగ్, రఘునందన్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనియన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు, కంపచెట్లు, చెత్తాచెదారాన్ని తొలగించారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రామకృష్ణమూర్తి, ఉమా, సునీతాబాయి, రజిత, వసంత, మద్దిలేటి, శాంతన్న, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

### గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, అక్టోబర్ 1: గ్రామాల్లో చెత్తా చెదారం తొలగించి పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం చేపట్టింది. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉమ్మడి మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు, గ్రామస్తులు చీపురు పట్టి వీధులను శుభ్రం చేశారు. ఆయా గ్రామాల్లో ఎంపీపీ అడ్డాకుల సంధ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోదండం, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### దవాఖానలో స్వచ్ఛతా హీ సేవ

వీపనగండ్ల, అక్టోబర్1: ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో మండల వైద్యాధికారి వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. సిబ్బందితో కలిసి దవాఖానలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. ఇంటి ఆవరణలోని నీటిసంపులు, డ్రమ్ములు, పాత టైర్ వంటి వాటిలో నిల్వ నీటిని లేకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహారెడ్డి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వార్డుల్లో స్వచ్ఛతా హీ సేవ

వనపర్తి, అక్టోబర్ 1: జిల్లాకేంద్రంలోని పలు వార్డుల్లో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకవర్గం సభ్యులు, మున్సిపాలిటీ సిబ్బంది, వార్డు ప్రజలు చీపుర్లు చేతబట్టి రోడ్లను ఊడ్చి చెత్తాచెదారాన్ని తొలగించారు.



ఖిల్లాలో శ్రమదానం చేస్తున్న యువకులు



పెబ్బేరులో చెత్త తొలగింపులో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్



వనపర్తి డిగ్రీ కళాశాలలో శ్రమదానం చేస్తున్న విద్యార్థులు



అమరచింత పార్కులో పిచ్చిమొక్కలను తొలగిస్తున్న చైర్‌పర్సన్ మంగమ్మ



గోపాల్‌పేటలో వీధులను శుభ్రపరుస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



వీపనగండ్ల దవాఖాన ఆవరణలో శ్రమదానం చేస్తున్న సిబ్బంది